ప్రజాశక్తి

బుధవారం 20 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

వార్తలు లోపలి పేజీల్లో

విజయవాడలో చంద్రయాన్ రూపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం

వాడవాడలా వినాయక చవితి వేడుకలు

సకాలంలో కార్డుదారులకు వస్తువులు

విజిలెన్స్ కమిటీ సమావేశంలో ప్లానింగ్ బోర్డు విసి మల్లాది

ప్రజాశక్తి - విజయవాడ : పౌర సరఫరాల శాఖ సచివాలయ వ్యవస్థతో సమన్వయం చేసుకుని సకాలంలో కార్డుదారులకు నిత్యావసర వస్తువులు సక్రమ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో మంగళవారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు నిత్యావసర వస్తువులను మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్స్ (యండియు) వాహనాల ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అయితే ఆయా వాహనాలు ప్రతిసారి ఒకే రూట్‌లో కాకుండా వేర్వేరు రూట్లలో వెళ్లేలా మార్పు చేయాలని సూచించారు. స్థానిక సచివాలయ సిబ్బందికి ముందుగా సమాచారం అందించి ఎండియు సిబ్బంది సచివాలయ వాలంటీర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. కొన్నిచోట్ల రేషన్ బియ్యానికి బదులు నగదు ఇస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని, వీటిపై గట్టి నిఘా ఉంచాలని అన్నారు. నిత్యావసర వస్తువుల పంపిణీలో కందిపప్పును ఆలస్యం కాకుండా సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల మార్పు చేర్పులకు (మిగతా 6లో)

సమావేశంలో మాట్లాడుతున్న మల్లాది విష్ణు

అక్టోబర్ 15 నుండి దసరా మహోత్సవాలు

దుర్గగుడి పాలక మండలి చైర్మన్ రాంబాబు, ఇఒ భ్రమరాంబ వెల్లడి

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ) : విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుండి 23వ తేదీ వరకూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు. దుర్గగుడి మహా మండపం ఆరో అంతస్తులో మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను రాష్ట్ర పండుగగా అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. లక్షలాదిగా తరలివచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 16 లక్షల లడ్లు అందుబాటులో ఉంచగా, ఈ సంవత్సరం 20 లక్షల లడ్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. కేశఖండనశాలలో 600 మంది నాయీ బ్రాహ్మణులను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. మహా మండపం ఎదురుగా ఉన్న ప్రదేశంలో అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇతర ఆలయాలను నుండి 200 మంది పైగా సిబ్బందిని తీసుకొచ్చి ఉత్సవాల సేవల్లో వినియోగించుకుంటామని తెలిపారు. ఇద్రకీలాద్రి దిగువన కొండచరియలు జారిపడిన కారణంగా ఆ ప్రదేశంలో ఏర్పాటు చేసే క్యూలైన్లను దుర్గాఘాట్ వైపునకు మార్చనున్నట్లు చెప్పారు. 20వ తేదీ మూలా నక్షత్రం రోజున మధ్యాహ్నం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. చివరి రోజున సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం జరుగుతుందని తెలిపారు. సందర్శకులకు కుంకుమ ప్రసాదాలను ప్యాకెట్ల రూపంలో ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ (మిగతా 6లో)

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాంబాబు, చిత్రంలో ఇఒ భ్రమరాంబ తదితరులు

ధాన్యం బకాయిలు చెల్లించండి

కలెక్టర్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ వినతి

నేడు ఎ.కొండూరులో 'వంటా వార్పు'

ప్రజాశక్తి - విజయవాడ

ఎ.కొండూరు తండాకు చెందిన గిరిజన, దళిత, బిసి రైతుల ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎ.కొండూరు తండాకు చెందిన ఆయా రైతుల ధాన్యం బకాయిలు చెల్లించాలని 2021 మార్చి నుండి బాధిత రైతులు అనేకసార్లు ఆందోళనలు నిర్వహించారని గుర్తుచేశారు. రెండున్నరేళ్ల నుండి 'జగనన్నకు చెబుదాం', స్పందన తదితర వేదికల్లో విజ్ఞాప పత్రాలు సమర్పించినా ఫలితంలేదని పేర్కొన్నారు. దీంతో బాధితులైన 14 మంది పేద గిరిజన, దళిత, బిసి రైతులకు ఇవ్వాల్సిన రూ.11.30 లక్షల బకాయిలు చెల్లించాలని కోరుతూ బుధవారం ఎ.కొండూరు తహశీల్దారు కార్యాలయం వద్ద 'వంటా – వార్పు' పేరుతో నిరసన తెలియజేయాలని రైతులు నిర్ణయించినట్లు తెలిపారు. వారికి సంఘీభావంగా సిపిఎం, ప్రజా సంఘాల నేతలు పాల్గొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ జోక్యంచేసుకుని పరిష్కరించాలని కోరారు.

రేపు గురజాడ జయంతి 2 కె రన్

ప్రజాశక్తి - విజయవాడ : మహాకవి గురజాడ అప్పారావు 161 జయంతి సందర్భంగా ఈనెల 21వ తేదీ ఉదయం 7 గంటలకు నగరంలో 2కె రన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమయ్యే ఈ రన్‌ను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్య అతిథిగా అమరావతి బాలోత్సవం గౌరవాధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, గౌరవ అతిథులుగా ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెలగపూడి వెంకటేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం బాధ్యులు సామంతపూడి వెంకటేశ్వరరాజు, కామ్రేడ్ జిఆర్‌కె పోలవరపు కళాసమితి బాధ్యులు గోళ్ల నారాయణరావు, ఎంబి విజ్ఞాన కేంద్రం బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ రన్ ఐజిఎంసి స్టేడియం ఫుడ్ కోర్టు వద్ద ప్రారంభమై కస్తూరిబాయ్ పేట గాంధీ బొమ్మలు సెంటర్, మధు గార్డెన్స్, శిఖామణి సెంటర్ మీదుగా బిషప్ హాజరయ్య హైస్కూల్ వద్ద ముగుస్తుందని తెలిపారు. ముందుగా వేలాదిమంది విద్యార్థులతో గురజాడ దేశభక్తి గేయం ఆలాపన ఉంటుందని పేర్కొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, చిత్రంలో జిల్లా కార్యదర్శి జి.నటరాజు తదితరులు

29న దళితుల సమస్యలపై మహాధర్నా

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి

వార్త 4లో

రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

బలుసుపాడులో ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని బలుసుపాడు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. మండల వైద్యాధికారి వెంకట్రావు పర్యవేక్షణలో గ్రామంలో ఇంటింటికి వైద్య సర్వే నిర్వహిస్తున్నట్లు ఎఎన్ఎం వనజాక్షి తెలిపారు. నేరుగా ఇంటి వద్దకు వెళ్లి అవసరమైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్రప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుటుంబరావు

డప్పు కళాకారులకు 45 ఏళ్లకే పింఛన్ ఇవ్వాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : డప్పు కళాకారులకు 45 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కళ్యాణ్, డప్పు కళాకారుల సంఘం కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా దళిత సంరక్షణకై బైక్ యాత్ర నిర్వహిస్తూ, గంపలగూడెం మండలంలో మంగళవారం ప్రవేశించారు. తోటముల, మేడూరు, ఆర్లపాడు, అనుములంక, కనుమూరు, గ్రామాల్లో జరిగిన యాత్రలో నాయకులు మాట్లాడుతూ, దళితులకు స్మశాన వాటికకు రెండు ఎకరాల భూమిని తప్పనిసరిగా కేటాయించాలని కోరారు. కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, పాలెం ఆనందరావు, ఎం.వినోద్, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్బంధం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విజయవాడ వన్‌టౌన్ వినాయకుని గుడివద్ద నుండి ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మ దేవస్థానం వరకు వెళ్లి అమ్మవారికి సారే సమర్పించటం కార్య క్రమానికి బయలు దేరిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌ని మార్గమధ్యలో ఆపివేసి పోలీసులు గహనిర్బంధంలో ఉంచారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో న్యాయం చేయమని దేవుని వేడుకోవడానికి వెళ్లడానికి కూడా పర్మిషన్ తీసుకోవాల్సిన పరిస్థితులు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని ప్రభుత్వ దమన కాండపై తీవ్రంగా ఆక్షేపించారు.

1.4 మిలియన్ల విక్రయదారులతో ఫ్లిప్‌కార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 1.4 మిలియన్ల విక్రయదారులతో గణనీయమైన మైలురాయిని సాధించినట్లు ఫ్లిప్‌కార్డు చీఫ్ కార్పొరేట్ ఆఫీసర్ రజనీష్ కుమార్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలియచేశారు. గత సంవత్సరం 27 శాతం కంటే ఎక్కువ మంది అమ్మకందారుల వృద్ధి నమోదుచేసినట్లు తెలిపారు. ప్రధానంగా వ్యాపారలకు ఎంఎస్ఎంఇలకు, ఇకామర్స్ ద్వారా అవకాశాలను నిర్మించడం, ప్రారంభించడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. కళాకారులు, హస్తకళాకారులు, మహిళలు, వైకల్యం ఉన్న వ్యక్తులతో సహా విస్తృత శ్రేణి విక్రేతల కోసం ఫ్లిప్‌కార్డు పలు ప్రోగ్రామ్‌లను రూపొందించిందని తెలిపారు.

అదనపు విద్యుత్ బిల్లులపై నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం విద్యుత్ బిల్లులు ఎక్కువగా కట్టించుకోవడం పట్ల సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కరెంట్ బిల్లుల్లో ఉన్న బిల్లు అమౌంట్ కంటే అదనంగా డబ్బులు కట్టించుకోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జగ్గయ్యపేట రోడ్డుపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన విద్యుత్ ఛార్జీలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ట్రూ ఆఫ్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు అంటూ ఇప్పటికే ప్రజల నెత్తిపై భారాలు మోపారని, ఒకపక్క అప్రకటిత కరెంటుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరో ప్రక్క కరెంటు బిల్లుపై వచ్చిన అమౌంట్‌కు అదనంగా డబ్బులు కట్టించుకోవడం దారుణం అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ బిల్లు తీసే నాటికి టెక్నికల్ సమస్యతో బిల్లులో అదనపు ఛార్జీలు నమోదు కాలేదని, ఆదనంగా కట్టాల్సింది ఎప్పటికైనా కట్టాలని ఈనెల కట్టకపోతే వచ్చేనెల కూడా అదనపు పెనాల్టీతో బిల్ కట్టాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట రవికుమార్, షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, మాబు సుభాని తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న స్థానికులు

'వైఎస్సార్ సంపూర్ణ పోషణ'తో సత్ఫలితాలు : సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలనిస్తోందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని చిల్లకల్లు సి.డి.పి.ఓ కార్యాలయంలో పోషకాహార మాసోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. అనంతరం చిరుధాన్యాలతో తయారుచేసిన పోషకాహార పిండి వంటల ప్రదర్శన కార్యక్రమాన్ని సందర్శించి నియోజకవర్గ వ్యాప్తంగా 267 అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసే వర్కర్లకు, హెల్పర్లకు 6 జతల యూనిఫార్మ్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పేదరికంతో గర్భిణీలకు, తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ బజారు సాయి, నాయకులు శేషం ప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి. ఉమాదేవి, చిల్లకల్లు సిడిపిఓ జే.లక్ష్మీ భార్గవి, ఏ సిడిపిఓ నాగమణి, ఆయుష్ డాక్టర్ వాణి, యోగా ట్రైనర్ పిలై లీలావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై ర్యాలీ

ప్రజాశక్తి - ఎ.కొండూరు : దళిత రక్షణ యాత్రలో భాగంగా మండలంలోని చీమలపాడు, కష్ణారావుపాలెం, పాత కొండూరు, ఎ.కొండూరు, కంభంపాడు, కోడూరు, గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైక్ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ప్రధానంగా దళితులకు అసైన్డ్ భూములు ఇవ్వాలని, కళాకారులకు పింఛన్లు పంపిణీ చేయాలని, పోరంబోకు భూములకు పట్టాలివ్వాలని, దళితులు యాత్ర బందానికి తెలిపారు. ఈ యాత్రలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు కార్యదర్శి కోట కళ్యాణ్, పానెం ఆనందరావు, కెవిపిఎస్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయన్నారు... పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెరగాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పానెం ఆనందరావు, రామారావు సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు కష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు, వివిధ సంఘాల నాయకులు

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ పట్టణంలో శాంతినగర్‌లో తెలుగు నాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, విజయవాడ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ గట్టిడి దుర్గాప్రసాద్‌ల ఆధ్వర్యంలో మహిళల సంఘీభావ నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరాహార దీక్షలో కూర్చున్న మహిళలకు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్ కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు. **నందిగామ :** నందిగామ పట్టణంలోని రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అంటూ వీరులపాడు మండలం మండలం వారు ఏడవ రోజు నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. సోమవారం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దీక్షలలో స్థానిక తెదేపా నేతలు మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి దీక్షలో పాల్గొంటున్న వారికి దండలు వేసి దీక్షను ప్రారంభించారు. **తిరువూరు :** చంద్రబాబు అరెస్ట్ నేర్పిస్తూ ఆ పార్టీ కార్మిక విభాగం టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో తిరువూరు కోసం సెంటర్‌లో మంగళవారం జరిగింది. టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాస్ దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ టియుసి నియోజకవర్గ అధ్యక్షులు తుమ్మలపల్లి వెంకట పుల్లారావు, మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా నేడు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో విఘ్నాలన్ని తొలగిపోవాలని కడిగిన ముత్యంలా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయటికి రావాలని ఆ అల్లాహ్ కి దుఆ చేసి రిలే నిరాహార దీక్షలో ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అప్సర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షలో కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ వైజాగ్ ఉపాధ్యక్షులు షేక్ కరీముల్లా మైలవరం నియోజకవర్గం ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. **వత్సవాయి :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు అధ్యక్షతన పోలంపల్లి గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, ఎన్.టి.ఆర్.జిల్లా టి.యన్.టి.యు.సి ఉపాధ్యక్షులు కిలారు విశ్వనాధ్ కుమార్ (చిన్ని) ఆధ్వర్యంలో వత్సవాయి గ్రామంలో సినిమా హాల్ సెంటర్‌లో సంగీభావ నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు సంఘీభావంగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సంఘీభావం తెలియజేసి, దీక్షలో కూర్చున్నటువంటి వారికి కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు.

మాట్లాడుతున్న టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం

ప్రశాంతంగా నిమజ్జనాలు చేసుకోవాలి

ప్రజాశక్తి -వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించిన వారు శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం లేకుండా వినాయక విగ్రహం నిమజ్జనం చేసుకోవాలని టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక చవితి నిర్వాహకులతో చిట్టినగర్‌లోని నగరాల సీతారామ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జనం అయ్యేవరకు ట్రాఫిక్ పరంగా, శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతాలు కలుగకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని కోరారు.

ఆందోళనలకు అనుమతి లేదు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ 144 సీఆర్పీసీ అమలులో ఉన్నందున ఎటువంటి సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు పాదయాత్రలకు నిరసనలకు అనుమతులు లేవని ప్రజలు గమనించాలని ఏసీపీ జనార్దన్ నాయుడు అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముందస్తు అనుమతులు లేకుండా ధర్నాల్లో నిరసనల్లో పాదయాత్రల్లో పాల్గొంటే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులు కూడా నిరసనలలో పాల్గొంటే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏసీపీతోపాటు సిఐ హనీష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ జగన్మోహన్‌రావు

సచివాలయ ఉద్యోగులతో సమావేశం

ప్రజాశక్తి - నందిగామ : చంద్రబాబు ప్రజల ముందు దోషిగా నిలబడ్డారని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ విమర్శించారు. తునికి పాటి ఫంక్షన్ హాల్‌లో మండల గహసారథులు, బూత్ ఏజెంట్లు, సచివాలయ కన్వీనర్లు, వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, పరిశీలకులుగా కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ హాజరయ్యారు. సచివా లయ కన్వీనర్లకు, గృహ సారథులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. మహిళలకు పెద్దపీట వేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నామినేటెడ్ పోస్టుల్లో రాజ్యాంగబద్ధ పదవుల్లో సగభాగం మహిళలకు అమలు చేసిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డిదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన : రమేష్‌బాబు

లక్ష్మీపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

ప్రజాశక్తి-చల్లపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం జగన్ నిరుపేదల ఆర్థిక ప్రగతిని కాంక్షించి ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామ సచివాలయం-3 పరిధిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం జరిగింది. ఎమ్మెల్యే రమేష్ బాబు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరుపేదలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాల కారణంగా రాష్ట్రంలో పేదరికం తగ్గిందని తెలిపారు. సీఎం జగన్ ముఖ్యంగా పేదలకు విద్య, వైద్యం సక్రమంగా అధునాతనంగా అందిస్తున్నారని తెలిపారు.నాడు - నేడు కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ మండల పరిషత్ మండల ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను పూర్తిస్థాయిలో ఆధునికరించి విద్యార్థులకు అధునాతన సౌకర్యాలు, ఇంగ్లీష్ మీడియం విద్య సమకూర్చారని తెలిపారు. విద్యార్థులకు డిజిటల్ రూపంలో నేను అందిస్తూ వారికి ఆధునిక ప్రపంచాన్ని పరిచయం చేస్తూ వారి ఉన్నతికి దోహదపడుతున్నట్లు తెలిపారు. పట్టణాలు, మండల కేంద్రాల్లో ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిస్థాయిలో అభివద్ధి పరుస్తూ, పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉర్దూ అకాడమీ పాలకవర్గ సభ్యులు షేక్ దిల్ షాద్ నజరానా, అవనిగడ్డ జడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల వైసీపీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, లక్ష్మీపురం పీఏసీఎస్ చైర్ పర్సన్ శీరం వెంకట సత్యనారాయణ (నాని), చల్లపల్లి పీఏసిఎస్ చైర్పర్సన్ పాగోలు నాగ సీతారామారావు (ఫణి), మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన జట్టు

క్రీడా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు: పెనమలూరు నియోజక వర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలబాలికల అండర్-14 మరియు అండర్-17 విభాగాల్లో వాలీబాల్, షటిల్, బ్యాండ్మింటన్ క్రీడా జట్ల ఎంపిక ఉయ్యూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించడం జరిగినదని స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జివి రమణ తెలిపారు. వాలిబాల్ పోటీలో అండర్ 17 బాలురు విన్నర్స్ కంకిపాడు, రన్నర్స్ ఉయ్యూరు .బాలికలు విన్నర్స్ కంకిపాడు, రన్నర్స్ ఉయ్యూరు, అండర్ 14 బాలురు విన్నర్స్ ఉయ్యూరు,,రన్నర్స్ కంకిపాడు, బాలికలు విన్నర్స్ కంకిపాడు, రన్నర్స్ పెనమలూరు, షటిల్ బ్యాట్మింటన్‌లో అండర్ 17లో విన్నర్స్ కంకిపాడు, రన్నర్స్ పెనమలూరు, బాలికల విభాగంలో విన్నర్స్ ఉయ్యూరు, రన్నర్స్ పెనమలూరు, అండర్ 14 విభాగంలో విన్నర్స్ పెనమలూరు, రన్నర్స్ ఉయ్యూరు, బాలికలు విన్నర్స్ ఉయ్యూరు, రన్నర్స్ పెనమలూరు విద్యార్థులు నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్నికల్ ఫెస్ట్‌లో గుడ్లవల్లేరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఆదిత్య పాలిటెక్నిక్ సూరంపాలెం వారు పాలివేద 2023 పేరిట ఈ నెల 15న నిర్వహించిన రాష్ట్రస్థాయి టెక్నికల్ ఫెస్ట్‌లో గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొని ద్వితీయ, తతీయ స్థానాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విభాగంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం కు చెందిన కె ఎస్ వి ఎస్ స్నేహిత్, ఎల్ కౌశిక్ కుమార్ ఎలక్ట్రికల్ వెహికల్స్ అనే అంశంలో ద్వితీయ బహుమతి సాధించారు. మెకానికల్ విభాగంలో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ మెకానిక్ ఇంజనీరింగ్ అనే అంశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కి జి బాలు మహేంద్ర, ఎం గోకుల్‌సాయి ద్వితీయ బహుమతి సాధించగా, ప్రాజెక్ట్ ఎక్స్ అంశంలో కంప్యూటర్ విభాగం చెందిన కె ఈశ్వర్ కష్ణ, జే వేణుగోపాల్ ఆజాద్ తతీయ బహుమతులు సాధించారు. బహుమతులను సాధించిన విద్యార్థులను మరియు వారిని ప్రోత్సహించిన అధ్యాపకులను సంస్థల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రెటరీ అండ్ కస్పాండెంట్ వల్లూరు పల్లి సత్యనారాయణరావు, కో సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ వల్లూరు పల్లి రామకష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్ఎస్ఎస్ వి రామాంజనేయులు ప్రిన్సిపల్ ఎం రాజశేఖర్ అభినందించారు.

కాలువలో పడి వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని గురువింద పల్లి గ్రామంలో కాలువలో వ్యక్తి గల్లంతయిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై విశ్వనాథ తెలిపిన వివరాలు ప్రకారం పమిడిముక్కల మండలం మేడూరు గ్రామానికి చెందిన అనగాని రమేష్ బాబు(48) భార్య భవాని, కుమార్తె జీవనజ్యోతి తో కలసి గురువింద పల్లి లోని తన చిన్నమ్మ ఆరేపల్లి జయలక్ష్మి అంత్యక్రియల నిమిత్తం వచ్చాడు. అంత్యక్రియలు ముగించుకుని తిరిగి వచ్చేప్పుడు కాలువలో అందరితోపాటు స్నానానికి దిగాడు. కాలువ ఉధతి తీవ్రంగా ఉండడంతో లోపలకు జారిపోయాడు. పక్కనున్న వాళ్ళు ఎంత ప్రయత్నించినప్పటికీ తమ కళ్ళముందే నీటిలో మునిగిపోయాడని బయటికి లాగడానికి ఎంత ప్రయత్నించినా వీలు కుదరలేదని తెలిపారు. భార్య భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నామని ఎస్సై విశ్వనాథ్ తెలిపారు.

29 వరకు ఆరోగ్య మేళా

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో బుధవారం నుండి ఈనెల 29వ తేదీ వరకు వీక్లీ ఆరోగ్యం మేళ నిర్వహిస్తున్నట్లు వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ జయకుమార్ చెప్పారు. ఆయుష్మాన్ భవ పేరుతో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలు, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు పాల్గొంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరిడెంట్ జయకుమార్ కోరారు.

ప్రజా ఉద్యమాలపై అణచివేత తగదు

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

మాట్లాడుతున్న మాజీ మంత్రి రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతల పట్ల, ప్రజా ఉద్యమాల పట్ల పోలీసుల అణిచివేత చర్యలు నిరసిస్తూ మంగళవారం శ్రీ హరిరావు భవనంలో సిపిఐ కృష్ణాజిల్లా సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్నారు. దీనిని కాపాడుకోవడానికి ప్రజాస్వామ్యవాదులంతా గొంతు ఎత్తాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి పోలీసులు తాబేదారులుగా వ్యవహరిస్తున్నరని. వీరి వ్యవహార శైలి దుందుడుకు చర్యలు ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా ఉండాల్సిన వ్యవస్థలు భ్రష్టు పట్టి కుప్పకూలే పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం పూర్తిగా క్షీణించిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు బయటకు వచ్చి మాట్లాడే పరిస్థితి లేకుండా 144 సెక్షన్లు 30 యాక్ట్ అని రకరకాల సెక్షన్లతో ప్రజల్ని ఎక్కడి కక్కడ కట్టడి చేస్తూ, గహనిర్బంధాలు చేస్తూ వారిని భయపెట్టి పరిపాలన సాగించాలని చూస్తున్నారన్నారు. పోలీసులు కాసుల కోసం, పోస్టింగులు కోసం, కక్కుర్తి పడి చట్టంలోని కొన్ని సెక్షన్లను అడ్డుపెట్టుకొని పరిస్థితులను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. సిపిఐ నాయకులు లింగం ఫిలిప్స్ మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇటువంటి సంఘటనలు ఎప్పుడు చూడలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కె.చంద్ర శేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రస్తుత ప్రభుత్వాలు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాదు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, బిఎస్పీ పార్టీ బాలాజీ, టిఎన్టియుసి అధ్యక్షులు చిన్నం శివ, సిపిఐ కార్యదర్శి తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: క్రీడాపోటీల జట్లకు ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం పి.నిర్మల అభినందించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీల జిల్లాస్థాయి జట్ల ఎంపికలో బాపులపాడు మండలానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వీరవల్లి హెచ్ఎం పి.నిర్మల తెలిపారు.వీరవల్లి హైస్కూల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. గన్నవరంలో నిర్వహించిన 14-17 సంవత్సరాల కేటగిరి నియోజకవర్గస్థాయి ఎంపికపోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచి 6విభాగాల్లో - 12 మంది విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని, వాలీబాలకు జ్యోతిశ్రీ, మేరీ గ్లాడియస్, అంబిక, శివగోపాల్, ఖోఖోకు హర్షిత్, మణికంఠ, నిఖిల్, కబడ్డీకి శివగోపాల్, త్రోబాలకు యశ్వంత్, జస్విన్, గౌస్ విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ కె.లక్ష్మణరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణగోపాల్, తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులను అభినందించారు.

ఆక్వా కంపెనీలో బాలిక ఆత్మహత్య

బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి : సిఐటియు

మాట్లాడుతున్న ఆర్‌సిపిరెడ్డి, గంగాధర్

ప్రజాశక్తి-గుడివాడ: సంధ్య ఆక్వా కంపెనీలో మృతిచెందిన బాలిక కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని గుడివాడ, పామర్రు సిఐటియు నాయకులు ఆర్‌సిపి రెడ్డి, గంగాధర్ ప్రసాద్ డిమాండ్ చేశారు. గుడివాడ ఏరియా ఆసుపత్రి వద్ద మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పామర్రు మండలం కురుమద్దాల పంచాయితీ సంధ్య ఆక్వా కంపెనీలో పశ్చిమబెంగాల్ డైమండ్ హౌరా చెందిన మోనాలిసా కతున్ (14) ఉరేసుకొని మృతిచెందిందని కంపెనీ వర్గాలు చెబుతున్నాయన్నారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వాసుపత్రి తరలించారన్నారు. ఘటనకు కంపెనీ పూర్తి బాధ్యత వహించి మరణించిన ఆమెకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అలాగే మృతదేహాన్ని స్వస్థలానికి పంపించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయని, యాజమాన్యం మాత్రం కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, కార్మికులు భయాందోళన చెందుతున్నారని అన్నారు. ఈ కంపెనీ వ్యవహారంపై స్థానిక తహాశీల్దార్, పోలీస్ డిపార్ట్మెంట్, అలాగే లేబర్ డిపార్ట్మెంట్ వారు క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం కార్యదర్శి పి రజిని పాల్గొన్నారు.

మృతిచెందిన బాలిక

ఘనంగా చవితి వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం అవనిగడ్డలోని ఆరో వార్డు వద్ద ప్రధాన రహదారి పక్కన 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసుకున్న వినాయక పందిరిలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, శ్రీలంకమ్మ అమ్మ వారి టెంపుల్ మాజీ చైర్మన్ చింతలపూడి బాలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అవనిగడ్డ బస్టాండ్ సెంటర్లో శారద మెడికల్ వారు ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమలను గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్ రామ్ పంపిణీ చేశారు.



29న దళితుల సమస్యలపై మహాధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈనెల 26 వరకు దళితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాస్థాయిలో జరిగే బైక్ యాత్రను, ఈనెల 29న విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి కోరారు. పట్టణంలోని మంగళవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత రక్షణ యాత్ర కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ మహాధర్నాను జయప్రదం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర, బైకుయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో మనువాద, మతోన్మాద రాజకీయ పార్టీలు పరిపాలిస్తున్నాయని, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని, దళితులకు ఉన్న చట్టాలను ఈ ప్రభుత్వాలు నీరుగారుస్తున్నాయని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై దుర్మార్గమైన దాడులు జరుగుతున్నాయన్నారు. దళితులపై దాడులు చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ చట్టాన్ని నీరుగారుస్తూ 41 సిఆర్‌పి కింద ఇస్తున్న బెయిల్‌ను రద్దు చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసులను త్వరితగతిన విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని, బాధితులకు అందించాల్సిన సహాయాన్ని, పునరావాసాన్ని నిర్ణీత సమయంలో అందించాలని, జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. అనంతరం బైక్ యాత్ర జగ్గయ్యపేట పట్టణంలోని క్రిస్టియన్ పేట, బలుసుపాడు, అనుమంచిపల్లి, తక్కెళ్ళపాడు, రామచంద్రుని పేట, షేర్ మహమ్మద్ పేట, గండ్రాయి, మల్కాపురం, తిరుమలగిరి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజ్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట కష్ణ, జుజ్జువరకు వెంకటరావు, ఆదిమళ్ళ అబ్రహం, పెద్దపొంగు సిల్వరాజు, వేమవరపు ఫ్రాన్సిస్, కలిసే మధు, యండ్రాతి ప్రకాష్ రావు, నెమలి శ్రీనివాసరావు, ఎం.బిక్షం, సుధాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నాయకులు

చిత్రపటం అందిస్తున్న పాలకమండలి చైర్మన్

దుర్గమ్మను దర్శించుకున్న పాండిచ్చేరి డిజిపి

ప్రజాశక్తి -వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మను పాండిచ్చేరి డి.జి.పి. బి శ్రీనివాసన్ మంగళవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్ర పటం అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - జయవాడ : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ఆరోగ్యకర సమాజానికి దోహదపడుతుందని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ విజయ అన్నారు. జాతీయ పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా పోషణ్ అభియాన్ ద్వారా పోషకాహార స్థితిని మెరుగుపరిచే అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా నగరంలోని అజిత్ సింగ్‌నగర్ ఎస్‌సి, ఎస్‌టి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్యకర ఆహార పద్ధతులపై వంటకాల ప్రదర్శనల ద్వారా అవగాహన శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.

సచివాలయంలో తనిఖీ

మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి - తిరువూరు : పెండింగ్‌లో ఉన్న ప్రజా సేవలను గడువు లోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాల యాల కార్యదర్శులకు నగర పంచాయతీ కమిషనర్ బాలకష్ణ సూచించారు. తిరువూరు నగర పంచాయితీ పరిధిలోని మధిర రోడ్డు 6వ సచివాలయాన్ని కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రిజిష్టరు, నోటీసు బోర్డు, స్పందన రిజిష్టర్లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎపి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమ కు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాన్నారు. జగనన్న కాలనీల లే అవుట్ల నిర్మాణం పనులను క్రమంతప్పకుండా పర్యవేక్షించాలని కమిషనర్ సిబ్బందికి చెప్పారు.

శ్రీనివాసాచారికి టిడిపి ఆహ్వానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ నందు సోమవారం పట్టణ తెదేపా కౌన్సిలర్లు, స్థానిక తెదేపా నేతలతో కలిసి కత్తురోజు శ్రీనివాసాచారిని వారి స్వగృహంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కలిశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ కత్తురోజు శ్రీనివాసచారి రాజకీయాలపై విముఖతతో రాజకీయాలకు దూరంగా ఉన్నారన్నారు. దుష్ట పాలనను అంతమొంది దించాలంటే ప్రతి వ్యక్తి రాజకీయాలలో క్రియాశీలక పాత్రను పోషించాలన్నారు. దీనిపై ఆయన నుంచి స్పందిస్తూ త్వరలోనే పార్టీ తీర్థం పుచ్చుకుంటారని తెలిపారు.

బుద్ధా వెంకన్న అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

బుద్ధా వెంకన్న, దేవినేని ఉమా అరెస్ట్

ప్రజాశక్తి -వన్‌టౌన్ : చంద్రబాబు విడుదల కావాలని కోరుతూ శ్రీకనకదుర్గమ్మవారి గుడికి కొబ్బరి కాయలు కొట్టేందుకు వెళుతున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్నను, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును అడ్డుకున్న పోలీసులు ఆయన్ను అరెస్టుచేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ సిఐతో నైతిక విలువలు, హక్కుల కోసం మాట్లాడిన బుద్ధ వెంకన్న తన అరెస్టు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అమ్మవారి గుడి కెళ్ళి కొబ్బరి కాయ కొట్టేందుకు కూడా మాకు అనుమతి లేదా, మాకు హక్కు లేదా అని ప్రశ్నించారు. తమ నాయకుడు బుద్ధా వెంకన్న అక్రమ అరెస్టు పట్ల టిడిపి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం సాయంత్రం 5 గంటల తరువాత పూచీ కత్తుపై విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు. బుద్ధా వెంకన్నను అరెస్టు చేసి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్ళిన నేపథ్యంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు బుద్ధా వెంకన్నను కలిసి పరామర్శించి, సంఘీభావం తెలిపారు.

క్రికెట్ అభిమానుల కోసం థమ్స్‌అప్ వినూత్న కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ శీతల పానీయాల బ్రాండ్ థమ్స్ అప్ క్రికెట్ అభిమానుల కోసం డిస్నీ ప్లస్‌తో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కె.ఎస్.బాబు ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్న వారికి కొత్త తరహాలో క్రికెట్‌ను ఆస్వాదించేందుకు డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌తో ప్రత్యేక కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. క్రికెట్ అభిమానుల కోకా కోలా కంపెనీ ఎప్పటి కప్పుడే వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళుతుందని ఇందులో భాగంగానే పలు కార్యక్రమాలను రూపొందించడంతో పాటు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు.

పేటలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని 11వ సచివాలయం 24వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ వారికి ఇతర సమస్యలు ఏమైనా ఉంటే అడిగి తెలుసుకుని అధికారుల సమక్షంలో వారి సమస్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని, ఏ గ్రామంలో చూసిన ఆర్బికేలు, హెల్త్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు బీటీ రోడ్లు,నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజి), అనుబంధ విభాగ అధ్యక్షులు మూసిని రాజ్యలక్ష్మి, గుంజ లక్ష్మణ్,బాద్దు నాయక్, కౌన్సిలర్లు సాదుపాటి రాజు, దువ్వల రామకష్ణ, కాశీ కిషోర్, గింజుపల్లి వెంకట్రామయ్య, సచివాలయ కన్వీనర్లు దుర్గా జి.ఎం.ఎస్, కనిగిరి సుబ్బారావు, వార్డు నాయకులు గుంజ రోశయ్య, సయ్యద్ అలీ, గుంజా గురవయ్య, షేక్ మస్తాన్, బత్తుల నరసింహారావు, బత్తుల వెంకటేశ్వరరావు, దేరంగుల బుజ్జి, ఉప్పుతోళ్ల నరసింహారావు, అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : జడ్జి శైలజ

ప్రజాశక్తి - మైలవరం : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి శైలజ పేర్కొన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పిలుపుమేరకు మైలవరం కోర్ట్ ఆవరణలో మధ్యాహ్నం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం భారత్ అసోసియేషన్ అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అడల్ట్ వ్యాక్సినేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అడల్ట్ వ్యాక్సినేషన్ గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధి డాక్టర్ నారాయణరావు అన్నారు. అడల్ట్ వ్యాక్సినేషన్‌పై నగరంలోని సంస్థ కార్యాలయంలో అవగాహనా సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న పెద్దలకు వయస్సు కారణంగా వచ్చే వ్యాధులను ఎదుర్కోవడానికి అవసరమైన టీకాలు వేసుకునేలా వారిని ఒప్పించాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ పబ్లిక్ ఫోరమ్ లలో అడల్ట్ వ్యాక్సిన్ల భద్రత, సమర్థత గురించి మరింత స్థిరమైన, తరచుగా చర్చలు జరిగితే పెద్దలకు వ్యాక్సినేషన్ గురించి నమ్మకం కలుగుతుందన్నారు. కొంత మందికి వ్యాక్సినేషన్ గురించి అవగాహన లేని కారణం గా అనేక విధాలుగా నమ్మకాలు ఉంటు న్నాయ ని వాటిని విడనాడాలన్నారు. వ్యాధి నిరోధకత ను పెంచేందుకు వ్యాక్సినేషన్లు ఉపయోగపడ తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

వాడవాడలా వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి వత్సవాయి : గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 5 చోట్ల ఈ విగ్రహాలు ఏర్పాటు చేశారు. 5 నుండి 12 రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. **వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్లో వినాయక చవితి సందర్భంగా కార్పొరేటర్ బోయి సత్యబాబు డివిజన్ ప్రజలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు కుల, మతాలకు అతీతంగా సోదర భావంతో నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు. మహంతిపురం, గొల్లపాలెం గట్టు, కొత్తపేట ప్రాంతాలలో ఈ పర్యటన జరిగింది. **పెనుగంచిప్రోలు :** మండలంలో గణనాధుడి నవరాత్రులు మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో గణనాధుడి నవరాత్రులు ఉత్సవాల్లో ఆలయ చైర్మన్ చెన్న కేశవరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు శాస్త్రోక్తంగా వ్రతాలు చేశారు. తూర్పు బజార్ కోదండ రామాలయం వద్ద, లక్ష్మి గణపతి ఆలయంలో, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద, పోలీస్ స్టేషన్ సెంటర్ నందు, పడమర బజార్ వినాయకుడి ఆలయం వద్ద, అంబేద్కర్ సెంటర్‌లో, పాత సినిమా హాల్ సెంటర్, కాకాని బజార్, సొసైటీ కార్యాలయం ఎదుట, పంచాయతీ కార్యాలయం ఎదుట, చెరువు కట్ట బజార్, తుఫాన్ కాలనీలో, బంగారు కాలనీలో ఇంకా పలు సెంటర్లో, మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. **మైలవరం :** మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చవితి పందిళ్ల వేసి వినాయకుని నిలిపి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. **జగ్గయ్యపేట:** పట్టణం, మండలంలోని గణేష్ నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. దానిలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని మంగలి బజార్, మిట్టగూడెం చెన్నకేశవస్వామి బజార్‌లో ఏర్పాటుచేసిన మండపంలోని గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, కౌన్సిలర్లు దువ్వల రామకష్ణ, తన్నీరు నాగేంద్ర, నాయకులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** వినాయకచవితి సందర్భంగా విజయవాడ నగరంలోని పలు చోట్ల నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో సోమవారం మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయా పందిళ్లలో విఘ్నేశ్వరునికి పూజలు చేశారు. వినాయక ఉత్సవ నిర్వాహకులు వెలంపల్లిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను వెలంపల్లి అభినందించారు. **విజయవాడ :** నాయక చవితి సందర్భంగా విజయవాడ తూర్పు నియోజకవర్గం 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్ లో కల్లం ఫ్రెండ్ సర్కిల్, సాయిరాం రోడ్డు సర్కిల్ ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి బెల్లం దుర్గ గారు, మాజీ డిప్యూటీ మేయర్‌ఆళ్ల చెల్లారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకోవటం జరిగినది. **వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలో వినాయక చవితి వహోత్సవాలను పురస్కరించుకొని పలు కమిటీలు, సభ్యులు ఆహ్వానం మేరకు జనసేన నగర అధ్యక్షులు ,పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ ఆయా ఉత్సవాల్లో పాల్గొన్నారు. వినాయక చవితి మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలుచోట్ల అన్నదాన కార్యక్రమాల్లో పోతిన మహేష్ పాల్గొనడం జరిగింది.

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ రాజాబాబు

వైద్య సేవలు ఆశించిన స్థాయిలో లేవు

'ఆరోగ్యశ్రీ' అమలుపై కలెక్టర్ అసంతృప్తి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్యసేవలు అందించాలని, కార్డు తెచ్చిన ప్రతి ఒక్కరిని చేర్చుకుని వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సుస్థిరాభివద్ధి లక్ష్యాల ప్రగతి, నాడు-నేడు, గహ నిర్మాణం, జగనన్నకి చెబుతాం, ఓటర్ల జాబితాల సవరణ కార్యక్రమాలపై సమీక్షించారు. నాడు నేడు క్రింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలు ప్రభుత్వం కల్పించిందని, అయితే ఆరోగ్యశ్రీ కింద ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందించకపోవడం పట్ల కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు. పీహెచ్ సీలు, సిహెచ్సిసిలు, జిజిహెచ్‌లలో ఆరోగ్యశ్రీ కింద గత ఆరు మాసాలలో వైద్యం అందించిన కేసులు వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ కేసులలో ఇంప్రూవ్మెంట్ కనపడాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డులలో పడకల సంఖ్య పెంచాలన్నారు. ఆరోగ్యశ్రీ కేసులు ఎంత ఎక్కువగా చేస్తే అంత ఎక్కువ మొత్తాలు ప్రభుత్వ ఆసుపత్రిలకు వస్తాయని, వాటితో ప్రభుత్వ ఆసుపత్రిలలో మరిన్ని వైద్య సదుపాయాలు కల్పించవచ్చని అన్నారు. గుడివాడ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల పవర్ ఫెయిల్యూర్ సంఘటన దష్టిలో ఉంచుకుని, ఇలాంటివి పునరావతం కారాదని, ఆపరేషన్ థియేటర్స్ ఎమర్జెన్సీ వార్డుల్లో పవర్ ఫెయిల్యూర్స్ లేకుండా అవసరమైన పవర్ బ్యాక్అప్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో వెంకటరమణ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తాహెరా సుల్తానా, జడ్పీ సీఈవో జ్యోతిబసు, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ పాల్గొన్నారు.

ఓటర్ల తొలగింపు పునఃపరిశీలన పూర్తి : కలెక్టర్

జిల్లాలో ఓటర్ల తొలగింపు పునఃపరిశీలన కార్యక్రమం పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మచిలీపట్నంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 6-1-2022 నుండి తొలగించిన ఒక లక్ష 980 ఓట్లకు సంబంధించి పునః పరిశీలన పూర్తి చేసామని అన్నీ తొలగింపు కేసులకు సంబంధించి జారీ చేసిన నోటీసులు, బూత్ స్థాయి అధికారుల పరిశీలన నివేదికలు జాగ్రత్తగా దస్త్రాలలో భద్రపరిచామన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తొలగింపు ప్రక్రియ పూర్తి చేశామన్నారు. జిల్లాలో ఇరువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి 20,766 అనర్హులైన ఓటర్లపై ఫిర్యాదులందాయని వాటిని క్షుణ్ణంగా విచారించామని, అందులో 12,401 ఓటర్లు నిజమైనవిగా తేలిందన్నారు. మిగిలినవి మృతిచెందిన, వలసపోయిన ఒకటి కంటే ఎక్కువ నమోదైన ఓటర్లు ఉన్నారన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు అధికారుల(ఈఆర్వోల)స్థాయిలో పరిశీలన పూర్తయిందన్నారు. మచిలీపట్నం, పామర్రు నియోజకవర్గాల్లో కొంత పెండింగ్ ఉందని నోటీసు కాలం ఉన్నందున 5 రోజుల్లో అవి కూడా పూర్తి చేస్తామన్నారు.

సింధూర గణపతిగా దర్శనం

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో మంగళవారం గణపతి నవరాత్రి మహోత్సవాల భాగంగా రెండో రోజు శ్రీ సింధూర గణపతి అలంకారంలో యాత్రికులకు దర్శించినమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణరావు, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, భారతి, రాధిక, తాత రజనీకుమారి పాల్గొన్నారు. గుడివాడ నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం 31వ వార్డు వైసిపి ఇన్చార్జి పిండి బాలు, భాగ్యశ్రీ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు మండలి హనుమంతరావు, నాయకులు కొంకితల ఆంజనేయప్రసాద్, చుండూరి శేఖర్ పాల్గొన్నారు.

బిజెపికి బుద్ధి చెప్పాలి : సిపిఎం

ప్రజాశక్తి-చల్లపల్లి: రాజకీయ రంగంలో మారుతున్న మార్పులను అర్థం చేసుకొని ప్రణాళికబద్ధంగా కమ్యూనిస్టులు నడవాలని సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు కార్యకర్తలకు సూచించారు. సోమవారం స్థానిక గుంటూరు బాపనయ్య భవనంలో జరిగిన సిపిఎం మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశంలో అయన మాట్లాడుతూ బీజేపీని గద్దె దించాలన్నారు. మనువాద రాజ్యాంగాన్ని దేశంలో తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికమని అన్నారు. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించాలని సూచించారు. మహమ్మద్ కరీముల్లా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి యద్దనపూడి మధు తదితరులు పాల్గొన్నారు

ప్రజా కళాకారుడు జార్జి మృతి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కళాకారుడు, తబలా వాయిద్య కారుడు, సిపిఎం నాయకుడు కూచిపూడి జార్జి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. జార్జి 1990లో కృష్ణాజిల్లా అక్షర కళాయాత్రలో పాల్గొన్నారు. ధవలేశ్వరంలో జరిగిన ప్రజానాట్యమండలి రాష్ట్ర వర్క్‌షాపులో పాల్గొన్నారు. జార్జి భౌతికకాయాన్ని ప్రజానాట్య మండలి కృష్ణాజిల్లా అధ్యక్షుడు కంభం కొండలబాబు, జెడ్పిటిసి సభ్యురాలు మల్లంపల్లి జయమ్మ, సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, సిఐటియు మండల కార్యదర్శి కళ్లం వెంకటేశ్వరరావు, మరియదాసు, బేతా శ్రీనివాసరావు తదితరులు సందర్శించి నివాళు లర్పించారు.

జార్జికి నివాళులర్పిస్తున్న నాయకులు

నేడు మొవ్వలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం, శుక్రవారం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆ ప్రకారం ఈనెల 20వ తేదీన పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండల కేంద్రంలో జగనన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆరోజున జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా అధికారులందరూ మండలానికి వస్తారన్నారు. ప్రజల నుండి మధ్యాహ్నం వరకు అర్జీలు స్వీకరించి అనంతరం జిల్లా అధికారులు గ్రామాల్లో పర్యటించి వారి శాఖలకు సంబంధించిన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమం గురించి ప్రజలందరికీ తెలిసేందుకు వీలుగా మండలంలో దండోరా, వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తతంగా ప్రచారం చేయవలసినదిగా సంబంధిత మండల అధికారులకు కలెక్టర్ సూచించారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు 'కెకెఆర్' విద్యార్థులు

ప్రజాశక్తి-గుడివాడ

ఇటీవల నూజివీడులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14, 17 విభాగాలలో జరిగిన సెలక్షన్‌లో గుడివాడ డా॥కెకెఆర్ గౌతమ్ హైస్కూలు విద్యార్థులు జి.ప్రణతి, కె.కీర్తనచత్రియ, ఫస్ట్ స్టాండ్‌బైగా ఎ.ధృతిలు ఎంపికైనట్లు మంగళవారం గౌతమ్ హైస్కూలు ప్రిన్సిపల్స్ సత్యరామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ మడక సత్యఅన్వేష్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం... కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-గుడివాడ

ముదినేపల్లి నుండి కుందేటి లల్లిని అనే మహిళ ఫోన్ చేసి తన భర్త కుందేటి వీరాంజనేయులు రైల్వే ట్రాక్ నుండి చనిపోతానంటూ 102 ద్వారా ఫోను చేసినట్లు తెలియజేసినట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మినరసింహమూర్తి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వెంటనే తమ సిబ్బందిని రెండు టీమ్‌లు పంపించి రూరల్ మండలంలోని గుంటకోడూరు దగ్గరలో రైల్వే ట్రాక్‌పై ఉన్న వీరాజ్యనేయులును గుర్తించి తాలుకా పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చి భార్యభర్తలను పింపించినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలు లల్లిని మాట్లాడుతూ కంట్రోల్ రూమ్‌కి కాల్ చేసిన అరగంటలో తన భర్తను వెతికి అతని ప్రాణాలు కాపాడినందుకు కుటుంబ సభ్యులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం గడ్డ ఉత్తమ క్రీడాకారుల అడ్డా అని ఎంపీపీ అనగాని రవి అన్నారు. నియోజకవర్గస్థాయి ఆటల పోటీలను గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రవి...ఎందరో క్రీడా కారులు ఈ ప్రాంతం నుండి జాతీయ స్థాయిలో రాణించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక పాధాన్యత ఇచ్చి కొట్లాది రూపాయలు వెచ్చిస్తుందని అందులో బాగామే "ఆడుదాం ఆంధ్ర' అన్నారు. గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ప్రతిభా వంతులైన జాతీయ క్రీడా కారులు ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేక పోటీలలో పాల్గొనలేని ఎంతో మందిని వేలది రూపాయలు అందించి ప్రోత్సహించిన విషయం గుర్తు చేశారు. సత్తా కలిగిన క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. జడ్‌పి సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ పల్లెల్లోనే నిజమైన క్రీడా ప్రతిభ దాగి ఉన్నదని గుర్తించి వెలుగులోకి తెస్తే దేశం గర్వించదగ్గ ఆణిముత్యాలు మనం చూడగలుగుతామని తెలిపారు. హెచ్‌యం రవీంద్ర భవాని మాట్లాడుతూ కన్నుల పండుగగా జరుగుతున్న క్రీడా వేడుక తమ పాఠశాల లో జరగడం అదషం గా భావిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, త్రో బాల్, టెన్ని కాయిట్, షటిల్, బాల్ బాడ్మిటన్, యోగ, క్రీడాంశాలలో మరియు బాలికల వాలీబాల్ జట్ల ఎంపిక నిర్వహించినట్లు తెలిపారు. అలాగే బుధవారం గుడివాడలో జరిగే జిల్లా స్థాయి ఎంపికలకు పంపుతున్నట్లు గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలం క్రీడా సమన్వయ కర్తలు హరి నారాయణ, వెంకటేశ్వరరావు, పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న రవి

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

ప్రజాశక్తి-చల్లపల్లి: భారతదేశ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ల ద్వారా పార్లమెంట్‌లో సుమారు 78గా ఉన్న మహిళా ఎంపీల సంఖ్య 181 వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. అదే విధంగా అన్ని రాష్ట్రాల చట్టసభల్లో మూడో వంతు మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందన్నారు.

ఉపసంచాలకులుగా శ్రీనివాస్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి నూతన ఉపసంచాలకులుగా డాక్టర్ సి.శ్రీనివాస్ నియమితులయ్యారు. గతంలో ఆయన గోదావరి జిల్లా నిడదవోలులో పనిచేశారు. ఆయనకు పశు సంవర్ధక శాఖ అధికారులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా పాడి రైతులకు అవగాహన కల్పించి పాడి ఉత్పత్తులను పెంపొందించేందుకు తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

చెత్త డంపింగ్ సమస్యపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలో చెత్త డంపింగ్ సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం గన్నవరం టౌన్‌లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్, ఆగిరిపల్లి రోడ్డు,వెంకటేశ్వర థియేటర్ సెంటర్ ఏరియాలో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గన్నవరం పట్టణంలో చెత్తను ఆగిరిపల్లి రోడ్డుకి ఇరువైపులా పోయడం వల్ల దాని నుంచి వచ్చే దుర్గంధంతో వేలాదిమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రజలంతా పోరాటం చేస్తేనే చెత్త డంపింగ్ యార్డ్ కు భూమిని ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనుమోలు వెంకటేశ్వరరావు, మరియదాసు, మిరప నాగేశ్వరరావు, కాట్రగడ్డ జోషి, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, చారి పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న నాయకులు

వినాయక విగ్రహాల నిమజ్జనాలకు పటిష్ట చర్యలు : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వినాయక విగ్రహ నిమజ్జనాల సమయంలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏవిధమైన ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కష్ణా నది ప్రాంతంలో ప్రకాశం బ్యారేజీ దిగువన, శనేశ్వర గుడి పక్కన విగ్రహాల నిమజ్జనం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నదిలో విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు అవసరమైన క్రేన్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ చర్యలు చేపట్టి నదిలో వ్యర్థాలు పడవేయకుండా చెత్త తరలించే వాహనాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగరంలో విగ్రహ నిమజ్జనాలను కేటాయించిన ప్రదేశాల్లోనే చేయాలని, మరో చోట చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిమజ్జనం సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఎటువంటి అపశ్రుతులు చోటుచేసుకోకుండా చూడాలని సూచించారు.

రైల్వే స్టేషన్‌లో 'వీలర్ రెస్టారెంట్' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రసిద్ధి చెందిన హల్దీరామ్ ఆధ్వర్యాన మంగళవారం విజయవాడ రైల్వే స్టేషన్‌లో 'వీలర్ రెస్టారెంట్' ప్రారంభమైంది. ఈసందర్భంగా నాగ్‌పూర్‌లోని హల్దీరామ్ ఫుడ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ నీరజ్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ వినూత్న డైనింగ్ కాన్సెప్ట్ ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిదని తెలిపారు. క్విక్ సర్వీసు రెస్టారెంట్ (క్యూఎస్ఆర్) అనేది నాణ్యత లేదా రుచి విషయంలో రాజీ పడకుండా ప్రయాణికుల అవసరాలను తీరుస్తుందని చెప్పారు. ఈ ప్రత్యేక వీలర్ రెస్టారెంట్ కోసం 'ఇండియా కా స్వాద్' మెనూను చక్కగా రూపొందించిందన్నారు. ఐఆర్‌సీటీసీ క్యాటరింగ్, స్విగ్గీ, జుమాటో ద్వారా కూడా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ వినూత్న డైనింగ్ కాన్సెప్ట్‌ను విజయవాడ రైల్వే స్టేషన్‌కు పరిచయం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

ప్రారంభోత్సవం చేస్తున్న నీరజ్ అగర్వాల్

మొదటిపేజీ తరువాయి

సకాలంలో కార్డుదారులకు వస్తువులు

సంబంధించి విఆర్‌వోలకు సరైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. నగరంలోని హోటళ్లు, ఈట్ స్ట్రీట్‌లలో ఆహారపదార్థాల నాణ్యత తనిఖీలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని భవానీపురం వద్ద ఈట్ స్ట్రీట్ తరహాలో క్లీన్ స్ట్రీట్ ఫుడ్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ లీగల్ మెట్రాలజి, ఫుడ్‌సేఫ్టీ, పౌరసరఫరాల శాఖ అధికారులు, దుకాణాలు, పెట్రోల్ బంకులు, హోటళ్లపై నెలలో ప్రతి వారం సామూహిక ఆకస్మిక దాడులు నిర్వహించాలన్నారు. అక్టోబర్ నుండి కందిపప్పు పూర్తి స్థాయిలో కార్డు దారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈసమావేశంలో సివిల్ సప్లయిస్ డైరెక్టర్ టి. చంద్రశేఖర్, జిల్లా మేనేజర్ జి. వెంకటేశ్వర్లు, డిఎస్‌వో మోహన్‌బాబు పాల్గొన్నారు.

అక్టోబర్ 15 నుండి దసరా మహోత్సవాలు

ఉత్సవాల్లో పది అలంకారాలు ఉంటాయని, చివరి రోజున రెండు అలంకారాలలో దుర్గమ్మ దర్శనం ఇస్తారని తెలిపారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3 నుండి రాత్రి 11 గంటల వరకు, మూలా నక్షత్రం రోజున తెల్లవారుజాము 2 గంటల నుండి దర్శనం ఉంటుందన్నారు. రూ.100, రూ.300, రూ.500, ఫ్రీ దర్శనాలు రెండు లైన్లుగా ఉంటాయన్నారు. మూలా నక్షత్రం రోజున రూ.500 దర్శనం, మిగిలిన అన్ని లైన్లు ఫ్రీ దర్శనం ఉంటాయని తెలిపారు. మీడియా సమావేశంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు శంకర శాండిల్య, పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసులు, బచ్చు మాధవీ కష్ణ, తోత్తడి వేదకుమారి, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, మురళీధర శాస్త్రి, మారుతీ యజ్ఞనారాయణ పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్ జగన్ పాలన

తిరువూరు మాజీ ఎంఎల్ఎ పద్మజ్యోతి

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి దేశానికే రోల్ మోడల్ అని తిరువూరు మాజీ ఎంఎల్ఎ దిరిశం పద్మజ్యోతి అన్నారు. ఇటీవల మరణించిన గంపలగూడెం మండలం అమ్మిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పూర్వ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దివంగత మందపాటి చిన్న గోపిరెడ్డి సతీమణి నాగేంద్రమ్మ కుటుంబ సభ్యులను ఆమె మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పద్మజ్యోతి మీడియాతో మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై హర్షణీయమన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మహిళలు ఇకనుండి కీలక పాత్ర పోషించటం ఖాయమన్నారు. ఒక విజన్ ఉన్న నాయకుడు జగన్ సారథ్యంలో పనిచేసేందుకు తనకు అవకాశం దక్కనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో ఉన్న సమస్యలు తనకు తెలుసునని, తన హయాంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను తిరిగి పూర్తి చేస్తామని వెల్లడించారు. ఎంఎల్ఎగా తాను ఉండి ఉంటే

కట్టలేరు వంతెన ఇప్పటికే పూర్తయి ఉండేదని ఉద్ఘాటించారు. వైసిపి రాష్ట్ర ఉన్నత నాయకత్వాన్ని పలుమార్లు కలిసినట్లు చెప్పారు. రాష్ట్రంలో తిరిగి వైసిపి అధికారాన్ని పొందుతుందని, అందులో తానుంటానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త సుధాకర్ ఉన్నారు.

ఘనంగా ఉప్పులేటి పుష్పరాగం వర్ధంతి సభ

ప్రజాశక్తి - హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం బండారుగూడెం మాజీ సర్పంచ్ ఉప్పులేటి ప్రసాదరావు సతీమణి పుష్పరాగం 7వ వర్ధంతి సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ఉప్పులేటి ప్రసాదరావు దంపతుల విగ్రహాలకు పలువురు పూలమాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం పుష్పరాగం తనయుడు, విజయవాడ గుణదల ఇఎస్ఐ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ 50 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు యు.ఎ.నేతాజీ తదితరులు పుష్పరాగం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ఉప్పులేటి కల్పన, ఆదాయ పన్ను శాఖ మాజీ కమిషనర్ ఉప్పులేటి దేవిప్రసాద్, రెవరెండ్ సుందర ప్రసాద్, జీవరత్నం, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప్పులేటి ప్రసాదరావు దంపతులకు పూలమాలవేసి నివాళులర్పిస్తున్న తారక ప్రసాద్, నేతాజీ తదితరులు

బాస్కెట్‌బాల్ జట్లకు అట్కిన్సన్ విద్యార్థిని రిషిత ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎస్‌జిఎఫ్ సెక్రటరీ తోట అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల నూజివీడులోని బేతస్త ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, అండర్-17 బాలబాలికల ఉమ్మడి కృష్ణాజిల్లా బాస్కెట్‌బాల్ సెలక్షన్స్ జరిగాయి. ఈ సెలక్షన్స్‌లో అట్కిన్సన్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని కె.రిషిత సాగర్ ప్రతిభ చూపి జట్టుకు ఎంపికైనట్లు బాస్కెట్‌బాల్ కోచ్ ఎస్.సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అట్కిన్సన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ ఫాతిమా పావని మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీయడం, శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు, క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. ఎంపికైన విద్యార్థిని తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

వినాయక చవితి వేడుకల్లో కలెక్టర్ కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా కలెక్టరు ఎస్.ఢిల్లీ రావు ప్రశాంతి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి నగరంలోని తన నివాసంలో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమం జిల్లా కలెక్టరు తల్లి ఎస్.పార్వతి, కలెక్టర్ సతీమణి ప్రశాంతి తల్లిదండ్రులు పి.బుచ్చయ్య పి.సుజాత, కుమారుడు ఎస్.జివితేష్ కుమార్తె సిరి చందన కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **BAKKATHATLA THIRUPATAMMA** (Old Name) W/o **BAKKATATLA KRISHNA**, Resident of D.No: 1-179/1, Velvadam Village, Mylavaram Mandal, N.T.R District, A.P. I have changed my name from **BAKKATHATLA THIRUPATAMMA** (Old Name) to **BAKKATATLA TIRUPATAMMA** Hereafter my name will be called **BAKKATATLA TIRUPATAMMA** for all purposes.

ప్రకటన

మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా వారి కోర్టులో

ఓ.యస్.నెం. 3/2021

బిట్వీన్

దాసరి రాణి వగైరాలు ...వాదులు

మరియు

కోలంటి జోజి వగైరాలు .... ప్రతివాదులు

ప్రతివాది నెం.2 : నల్లాని బాల చాముండేశ్వరి, భర్త: లేటు వెంకట సత్యనారాయణ ప్రసాద్, హిందువు, వయస్సు 62 సం॥లు, నివాసం : 4వ రోడ్, ప్లాట్ నెం. 131, ఆర్‌టిసి కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.

ప్రతివాది నెం.3 : నల్లాని ఈశ్వర్, తండ్రి : లేటు వెంకట సత్యనారాయణ ప్రసాద్, హిందువు, వయస్సు 42 సం॥లు, నివాసం : 4వ రోడ్, ప్లాట్ నెం. 131, ఆర్‌టిసి కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.

ప్రతివాది నెం.4 : నల్లాని రామకృష్ణ, తండ్రి : లేటు వెంకట సత్యనారాయణ ప్రసాద్, హిందువు, వయస్సు 37 సం॥లు, నివాసం : 4వ రోడ్, ప్లాట్ నెం. 131, ఆర్‌టిసి కాలనీ, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.

పై నెంబరు దావాలో 2,3,4 ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిననూ మీరు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేసియున్నారు. కావున పై నెంబర్ దావాలో మీ యొక్క హాజరు నిమిత్తం ది. 29-9-2023వ తేదీకి వాయిదా వేసినారు. కాబట్టి వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షంగా విచారణ జరిపి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 29-9-2023

రావూరి రవికుమార్,
న్యాయవాది, గుడివాడ.
సెల్ : 9985117543.

గుడివాడ.
18-9-2023

IN THE COURT OF THE MACT-CUM HON'BLE XII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT. AT: SECUNDERABAD

MVOP. No. 690 OF 2022

Between:

K. Pushpa Rani and others ... PETITIONER/S

AND

T. Anji Reddy & others ... RESPONDENTS

1. Bathula Shivaji, S/o. Bathula Venkateshwara Rao. Aged about Major, Occ:Owner of the crime vehicle, R/o. OC Area, Vijayawada, Ibrahimpatnam, Andhra Pradesh, Pin Code-521 456, ...Respondent

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.2) for compensation for Rs.1,00,00,000/- and the same is posted for your appearance on 29-09-2023. You are advised to appear on 29-09-2023 at 10.30 A.M. before the said court either in person or through an Advocate filing which, the case will be decided Experty.

(BY THE ORDER OF THE COURT)

P. THIRUPATHI
Advocate
H. No. 11-12-636, Boudhanagar, Warasiguda, Secunderabad 500 061,
Mob: 9701413287.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: AT SATTUPALLI

O.S. No. 602 OF 2015

BETWEEN:-

Andhra Bank(UBI), Madhira Branch, Rep. by its Branch Manager. .... Plaintiff

"AND"

Rangu Satyanarayana and others ... Defendants

NOTICE

TO

Rangu Satyanarayana S/o. Venkateswrlu Occ.. Agiculter R/o Penugolanu Vill, Gampalagudem Mandal N.T.R. Dist.

The plaintiff herein had filed the above suit against you before this Hon'ble court for recovery of money, the above case is posted to 21-09-2023 for your appearance. for suit notice along with Interlocutory applications, That you are hereby require to be attend either in person or through an advocate on 21-09-2023 at 10.30A.M before this Hon'ble court. Otherwise the matter will be heard and decided ex-parte/as per procedure.

(By order of the Hon'ble court)

K.PANDU RANGA RAO
Advocate, Khammam

నోటీస్

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ.

ఐ.పి. నెం. 1/2023

బిట్వీన్

టి.సురేష్‌బాబు, తండ్రి : బాలకృష్ణమూర్తి, మధురానగర్, విజయవాడ. ..... పిటీషనర్

మరియు

1) స్వర్ణ వేణుగోపాలరావు, తండ్రి : తెలియదు, ప్రొప్రయిటర్, మానికంట ఎంటర్ ప్రైజస్, చిన్నపాలెం, దుగ్గిరాల మండలం, గుంటూరుజిల్లా.

2) సముద్రాల గోపాలకృష్ణమూర్తి, గంపలగూడెం, కృష్ణాజిల్లా .... రెస్పాండెంట్స్

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం పిటీషనర్ ఐ.పి. దాఖలు చేసినారు. గాన పైన తెలిపిన రెస్పాండెంట్స్ స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గానీ శ్రీ కోర్టువారి ముందు ది.5-10-2023 ఉదయం 10-30 గం.లకు హాజరై తమ వాదన మనవి చేసుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయటమైనది. ఇంకా ఎవరైనా ఏమైనా ఆక్షేపణలు వ్ను యెడల పై తెలిపిన తేదీన తెలుపుకొనవచ్చును.

(బై ఆర్డర్)

పి.వై.కిరణ్‌కుమార్,
అడ్వకేట్,
అడ్రస్ : 42-3-3, ఎ.ఎస్.నగర్,
విజయవాడ-14.
సెల్ : 9848297145, 7995003145

ప్రకటన

నా క్లయింటున్నూ తెలంగాణా రాష్ట్రం, హైదరాబాద్, కూకట్‌పల్లి, బాలాజీనగర్, బాలాజీ నెస్ట్, ప్లాట్ నెం.301 రు కాపురస్తుడు అయిన పులి సత్యనారాయణ గారి కుమారుడు పులి శివనాగప్రసాద్ గారి ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వల్లూరి కనకభూషణరావు గారి కుమారుడు వల్లూరి జగన్మోహనరావు గారి వద్ద నుండి క్రయం పొంది బేరము ఖరారు చేసుకొని ది.28-06-2023వ తేదీన పై తెలిపిన వారి దగ్గర నుండి అస్వాధీన విక్రయ అగ్రిమెంటు పొందివున్నారు అనియు. సదరు వల్లూరి జగన్‌మోహనరావు గారు షెడ్యూలు ఆస్తిని సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవించుచూ నా క్లయింటుకు ది. 28-6-2023న విక్రయించి వున్నారు అనియూ, కావున షెడ్యూలు ఆస్తిపై ఎవ్వరికీ ఏ విధమైన హక్కులు గాని, లావాదేవీలుగాని, మరి ఏ విధమైన కోర్టు జప్తులు వగైరాలవు వున్నా ఈ ప్రకటన వెలువడిన వారము రోజులలోపు దిగువ అడ్రస్సుకి తెలియపరచవలెను అనియు అట్లు తెలియపరచని యెడల సదరు ఆస్తి నిష్పేచీ ఆస్తి అని భావించి నా క్లయింటు పై వారి నుండి క్రమమైన రిజిష్టర్డు క్రయ దస్తావేజు పొందగలరనియు దర్మిలా వచ్చు క్లైయిములు నా క్లయింటు హక్కును బైండు చేయజాలవని నా క్లయింటు ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం యావన్మందికి తెలియచేయటమైనది.

షెడ్యూలు : కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గుడ్లవల్లేరు మండలం, అంగలూరు గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన అంగలూరు గ్రామ రీ సర్వే నెం. 628రు దాఖలా య. 6.56 సెంట్లు శేరీ పల్లపుభూమికి హద్దులు : తూర్పు : పంట నీటిబోదె, దక్షిణం : బందరు - గుడివాడ రోడ్డు, పడమర : బందరకు - గుడివాడ రోడ్డు, ఉత్తరం : పంట నీటి బోదె ఈ హద్దుల మధ్య య. 6.56 సెంట్లు లేక 2.65 హెక్టార్ల శేరీ పల్లపు భూమి

పి.వెంకటరాజు, ఎం.కాం., ఎల్‌ఎల్.బి.,
అడ్వకేట్, గుడివాడ - 521 301,
కృష్ణాజిల్లా. సెల్ : 99639 25637

గుడివాడ, ది.19-9-2023

ప్రజా సమస్యలపై చొరవ చూపాలి

పెడన నియోజకవర్గ సమీక్షలో మంత్రి జోగి రమేష్

ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-కలెక్టరేట్: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం అందించేందుకు అధికారులు త్వరితగతిన పని చేయాలని పెడన శాసనసభ్యులు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అధికారులకు సూచించారు. మంగళవారం పెడన మార్కెట్ యార్డ్ సమావేశం మందిరంలో నియోజకవర్గ పరిధిలోని కత్తివెన్ను బంటుమిల్లి పెడన గూడూరు మండలాల తో పాటు పెడన పట్టణానికి సంబంధించి పలు సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా పెడన శాసనసభ్యులు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. తొలుత ఆయన గ్రామీణ నీటి పథకం అమలు తీరు గుర్చి క్షుణంగా చర్చించారు, సముద్రతీర ప్రాంతానికి సమీపంలో ఉన్న కత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లో తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్న ఆర్ డబ్యూ ఎస్ అధికారులకు పదే పదే చెబుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వారు సరిగా స్పందించడం లేదని మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగు నీరు సరఫరా చేయాలని తాను గతంలోని సూచించానని అందుకు సంబంధించి ఏమేమి చర్యలు తీసుకున్నారని, ప్రశ్నిస్తూ, తాను ఆశించిన స్థాయిలో మార్పులు రాలేదని బంటుమిల్లి డిఈని మంత్రి ప్రశ్నించారు. తాగునీటి ఇబ్బంది ఎదుర్కొంటున్న గ్రామాలకు గ్రామీణ నీటి సరఫరా పథకం అధికారులు నేరుగా వెళ్లి వాస్తవ పరిస్థితిని పరిశీలించాలన్నారు. గతంలో రహదారుల నిర్వహణను నిర్లక్ష్యం చేయడం వల్ల, కురుస్తున్న వర్షాల వల్ల రోడ్లు దెబ్బ తిన్నాయని, వాటి పునరుద్ధరణకు అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. అభివృద్ధి పనుల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయితీకి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు నిధులు కేటాయించిదని, వీటితో పాటు నాడు-నేడు, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం క్రింద పనులు అన్ని పంచాయితీల్లో విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. పెడన నియోజవర్గంలోని కత్తివెన్ను బంటుమిల్లి పెడన గూడూరు మండలాల్లో ప్రతి సమస్యలను వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టిగా చర్చించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేందుకు నిర్దిష్ట కార్యాచరణ రూపొందించి నివేదకలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరమణ, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు, డి ఆర్ డి ఏ పిడి పి ఎస్ ఆర్ ప్రసాద్, డ్వామా, హౌసింగ్ పీడీ జి.వి సూర్యనారాయణ, సిపిఓ కె. బద్రి నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, ట్రాన్స్ కో ఎస్ ఈ మురళీమోహన్, డి ఎల్ డి ఓ జ్యోతిర్మయి, డివైఈవో వై వి సుబ్బారావు, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, గూడూరు జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, పెడన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ రాజులపాటి చారుమతి రామానాయుడు, యువ నాయకుడు జోగి రాజీవ్, కత్తివెన్ను జెడ్పిటిసి మైలా రత్నకుమారి, ఎంపీపీ కొనసాని గరుడ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి బాలగంగాధరరావు, బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

ప్రజల్ని మోసం చేసేందుకే విశ్వకర్మ పథకం : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశ్వకర్మ అనే పథకాన్ని ప్రవేశపెట్టి లబ్దిదారులను మోసం చేయాలని చూస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడ సిపిఎంకార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆయన చేతివత్తిదారులకు పిఎం విశ్వకర్మ నే పథకాన్ని ప్రారంభించావడని, దీనికి ఐదు సంవత్సరాలకు 13 వేలు కోట్లు రూపాయలు చేతి వత్తి లబ్దిదారులకు ఇస్తున్నట్టు ప్రకటించారన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఈ శ్రమ కార్డు పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ ఒక్క లబ్దిదారులకు సహాయం నేటికీ అందలేదన్నారు. కొత్తగా కేంద్ర ప్రభుత్వం లబ్దిదారుడికి లక్ష రూపాయలు ఇచ్చి 18 నెలలు తిరిగి కట్టించుకోవాలనే ఆలోచన చేస్తున్నారని, అంటే కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా వత్తిదారులకు టోపీ పెట్టాలని నిరంతరం ఆలోచన చేస్తుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యేషయ్య, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరవల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో పలు ప్రాంతాలలో బుధవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాస్ తెలిపారు. వీరవల్లీ విద్యుత్తు సబ్ స్టేషన్ ఇండస్ట్రియల్, రూరల్ ఫీడర్ పరిధిలోని గ్రామాలు విద్యుత్తు అంతరాయాలు నివారించేందకు విద్యుత్తు లైన్లు నవరణలు మార్పులు చేయనున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి గ్రామాలైన, వీరవల్లి, నారాయణపురం, కోడూరుపాడు, శోభనాద్రిపురంలో ఉదయం 8 నుండి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా అంతరాయం ఉంటుందని, ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం అని బడే రామాంజనేయులు అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరం తోటలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మంగళవారం వస్త్రదానం చేశారు. రామాంజనేయులు - మౌనిక దంపతులు 30 మంది పంచాయతీ కార్మికులు, సిబ్బందికి రూ.15వేలు వ్యయంతో నూతన వస్త్రాలు బహుకరించారు. సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, యాసం నాంచారయ్య పాల్గొన్నారు.

ఎంపి బాలశౌరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పెదపారుపూడి: పెదపారుపూడి గ్రామంలో సోమవారం మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, గోళ్ల సోమేశ్వరరావు, మూల్పూరి హరీష్ పాల్గొన్నారు. **చల్లపల్లి:** వైసీపీ చల్లపల్లి మండల అధ్యక్షులు వేమూరి గోవర్ధనరావు ఆధ్వర్యంలో చల్లపల్లి ప్రధాన కూడలిలో ఎంపి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమంలో పాగోలు ఎంపీటీసీ సభ్యులు మేకా సత్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, పురిటిగడ్డ పీఏసీఎస్ చైర్మన్ యార్లగడ్డ సత్యాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్:** బాపులపాడు మండల వైసిపి కార్యాలయంలో నక్కా గాంధీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై.నగేష్, కోడిపోయిన బాబీ, చందు, నరేంద్ర పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు జేమ్స్‌పేట ఫస్ట్ వార్డ్ గ్రామ వాసులు రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం ఎండిఓ దారప్ప శ్రీనివాస్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రాణి మాట్లాడుతూ 20 ఏళ్లగా సంత రోడ్డు నుండి జేమ్స్ పేటకు వెళ్లే ప్రధాన రహదారి

ఊడిపోవడంతో వర్షం పడితే ఆ రహదారి నీట మునిగి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడటమే కాక ప్రమాదాలు కూడా జరిగాయని తెలిపారు. దీనిపై ఎంపీడీవో శ్రీనివాస్ ఈ విషయాన్ని ఎంపీపీ కొడాలి సురేష్ ె ఫోన్ ద్వారా తెలియపరిచారు. ఎంపీపీ వెంటనే స్పందించి బుధవారం పరిశీలించి రోడ్ల నిర్మాణం జరిగే విధంగా కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి కోటేశ్వరరావు, సురేష్ బాబు, వి. జార్జి, కోనాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన టిడిపి నిరసనలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై రాజకీయ ప్రేరేపిత కుట్రలో భాగంగా కక్ష పూరిత అరెస్ట్‌కు నిరసనగా గత ఏడు రోజులుగా మచిలీపట్నం నియోజకవర్గ టిడిపి పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం కొనసాగింది. దీక్షలో పాల్గొన్న వారికి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షుడు కుంచే నాని, నగర అధ్యక్షుడు ఇలియాజ్ పాషా, ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల వెంకన్న, సర్పంచ్ మోక రాజు పాల్గొన్నారు. **గన్నవరం:** మన రాష్ట్రంలో దేవాలయానికి వెళ్లాలంటే పోలీస్ పర్మిషన్ తీసుకోవాలా అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా ప్రశ్నించారు. నారా చంద్రబాబునాయుడు మీద వేసిన అపనిందా తొలగిపోవాలని తక్షణమే ఆయన విడుదల కావాలని విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో పూజలు చేయడానికి వెళుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నాను మంగళవారం పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనపై ధ్వజమెత్తారు. **చల్లపల్లి:** చల్లపల్లిలో టీడీపీ నేతలు భారీ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామానగరం రాణి భవాని కళ్యాణమండపం నుండి బయలుదేరిన ర్యాలీ బందర్ రోడ్డు మీదుగా చల్లపల్లి ఆర్టీసీ స్టాండ్, వైశ్య బజార్, విజయవాడ రోడ్డు లోని ఎన్టీఆర్ పార్క్ వరకు కొనసాగింది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని చంద్రబాబుకు మద్దతు పలికారు. తెలుగు యువత జిల్లా.కార్యదర్శి మండలి వెంకట్రాం, చల్లపల్లి మండల

చల్లపల్లిలో...

పార్టీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు , మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నిడమానూరు దిలీప్, సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, పార్లమెంటు నియోజకవర్గం తెలుగు యువత నాయకులు మోర్ల శివ, చల్లపల్లి ఉపసర్పంచ్ ముప్ప నేని నాని తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** టీడీపీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు కాటూరులో ఐదో రోజు రిలే దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సజ్జ అనూష, మండల కార్యదర్శి కాటూరి శరత్, కోడె హరీశ్, యుగబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు. దేవినేని గౌతమ్, స్మిత నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. **అవనిగడ్డ:** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. ఏడో రోజు దీక్షను అవనిగడ్డలోని ముస్లిం మైనార్టీలు దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలో మైనార్టీ సంఘాల నాయకులు షేక్ బాబావాలి, మహమ్మద్ ఇమ్రాన్, షేక్ నబి గోరి అని, మహమ్మద్ ఫరీద్ బాబు, షేక్ బషీర్, షేక్ అజిల్ల, మహమ్మద్ ఇలియాజ్, మహమ్మద్ లతీఫ్ పాల్గొన్నారు.

బందరులో...

ఉయ్యూరులో...

వెంట్రప్రగడలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-పెదపారుపూడి: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించి నిరుపేదల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామ శివారు లక్ష్మీపురంలో మంగళవారం గడపగడప కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ కుమార్ గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అందుతున్నాయా వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులు సరిగా ఒపనిచేస్తున్నారా లేదా అని ప్రజల అడిగారు ఎవరు సరిగా పని చేయకపోయినా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, ఎంపీటీసీ సభ్యులు చదలవాడ పద్మజ, జాజుల శ్రీనివాసరావు, మండవ జానకి రామయ్య, చీకుర్తి వర్ధప్రసాద్, అన్వర్ బాషా, షేక్ అజీజ్, మాజీ జడ్పిటిసి మూల్పూరి హరీష తదితరులు పాల్గొన్నారు.


వెంట్రప్రగడలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కైలే

గౌరవరంలో అరుదైన తాబేలు

అరుదైన తాబేలుతో సిబ్బంది

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరం గ్రామంలో అరుదైన అటవీ తాబేలు దర్శనమిచ్చింది. గౌరవరం గ్రామానికి చెందిన సత్య నారాయణకు ఎన్ఎస్‌పి కెనాల్ సమీపంలో తాబేలు కనిపించగా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గండ్రాయి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రసన్న లీల తాబేలును సేకరించారు. అటవీ ప్రాంతంలో నివసించే తాబేలుగా గుర్తించి సజీవంగా ఉన్న తాబేలు పోచంపల్లి ఫారెస్ట్ బ్లాక్‌లో విడిచిపెట్టినట్లుగా ఆమె తెలిపారు.

అన్నప్రసాదాలు వడ్డిస్తున్న దృశ్యం

అన్నదానం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : మొగల్‌రాజపురంలోని బందులదొడ్డి సెంటర్ వద్ద గల నాగేంద్ర జనరల్ స్టోర్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనరల్ స్టోర్స్ అధినేత సాంబశివరావు - లక్ష్మీ దంపతులు తొలుత వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సుమారు వెయ్యి మందికిపైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు, శ్రీ రంగనాయక, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వందశాతం ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 2023-24 పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలను సాధించే దిశగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారిణి సీవీ రేణుక అన్నారు. విజయవాడ డివిజన్‌లోని ఎయిడెడ్, జెడ్పీ, మున్సిపల్ తదితర యజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో స్థానిక కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీవీ రేణుక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నా ఫలితాల్లో కొంత వెనుకబాటు కనిపిస్తుందన్నారు. దానిని రానున్న పరీక్షల్లో అధిగమించేలా అందరూ ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల నుంచి వెళ్లే విద్యార్థులకు టీసీ ఇచ్చినప్పుడు వారి వివరాలను జీఈఆర్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే ఆ తరువాత విద్యార్థి ఎక్కడ ఉన్నది తదితర అంశాలనూ సైతం పరిశీలించి నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలున్నాయన్నారు. వాటిని అందరూ అనుసరించాలన్నారు. ఈ సమావేశంలో డీవైఈవో కేవీఎన్ కుమార్ తదితరులు పాల్గన్నారు.

మాట్లాడుతున్న విద్యా శాఖాధికారిణి రేణుక

కొండ రాళ్లు తొలగింపు పరిశీలన

దుర్గగుడి వద్ద కొండ రాళ్లు తొలగిస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపి కాంతి రాణా టాటా తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం ప్రధాన రహదారిపై ఇటీవల కొండ చరియలు పడిన ప్రదేశాన్ని నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాల్ గున్నితో కలిసి మంగళవారం పరిశీలించారు. అయితే కొండ చరియలు పడిన ప్రాంతంలో మరింత ప్రమాద భరితంగా పడటానికి సిద్ధంగా వున్న కొండ రాళ్ళను గత వారం రోజులుగా దేవస్థానం అధికారులు తొలగింపు పనులు చేపట్టిన విషయం విధితమే. ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమిషనర్ కొండ రాళ్ళ తొలగింపు ప్రాంతాన్ని పరిశీలించారు. తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాలు లేకుండా చూడాలని పోలీసులు విధులు నిర్వహిం చాలని కోరారు. అయితే దుర్గగుడి ప్రధాన రహదారి కేశఖండన వద్ద పడిన కొండ రాళ్ళ తొలగింపు నేపధ్యంలో రెండు మూడు రోజులు అటు వన్‌టౌన్, ఇటు కుమ్మరిపాలెం వైపు దారి మూసివేసిన పోలీసులు తదనంతరం కొండ తొలిచే ప్రాంతాన్ని మూసివేసి పక్కన వున్న మరో వైపు నుండి రెండు వైపులా వాహనాలకు దారి కల్పించారు. సిపి వెంట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ సురేష్ రెడ్డి ఉన్నారు.

21 నుంచి రెజ్లింగ్ పోటీలు

ఆహ్వానపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలం నున్నలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆధ్వర్యంలో తొలిసారిగా సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు అండర్-14, 17 బాలబాలికల కోసం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, హైస్కూల్ హెడ్‌మాస్టర్ వజ్రాల భూపాల్‌రెడ్డి తెలిపారు. నున్న హైస్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవి ప్రసాద్, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్లు టి.విజయ వర్మ, టి.శ్రీలతతో కలసి ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ వికాస్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేగ్రౌండ్‌లో మూడు రోజుల పాటు ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నామన్నారు. ఈ టోర్నీలో మొత్తం 13 జిల్లాల నుంచి 650 మంది రెజ్లర్లు పాల్గొంటారని తెలిపారు. అలాగే, టోర్నీ నిర్వహణకు పాఠశాల అన్ని ఏర్పాట్లు చేస్తోంది. 650 మంది బాలబాలికలతో పాటు మరో 100 మంది అధికారులు ఈ ఛాంపియన్‌షిప్‌కు హాజరవుతారని తెలిపారు. ఈ మూడు రోజులు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 13 జిల్లాల జట్లు సెప్టెంబర్ 20 సాయంత్రం నున్నలోని వికాస్ కళాశాలలో రిపోర్టు చేయాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక చేసిన, మధ్యప్రదేశ్‌లోని విదీశాలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21వ తేదీన వికాస్ కాలేజీ క్రీడా మైదానంలో పోటీలు ప్రారంభమవుతాయని, ఇందుకోసం అన్ని ఏర్పాటు చేసినట్లు ఫిజికల్ డైరెక్టర్లు విజయ వర్మ, శ్రీలత తెలిపారు.

ఆటో బోల్తా : విద్యార్థి మృతి

బోల్తాపడిన ఆటో, బైకు, (ఇన్‌సెట్‌లో) మృతిచెందిన విద్యార్థి నవ్యశ్రీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గుంటుపల్లి డాన్ బోస్కో స్కూల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదోతరగతి విద్యార్థిని మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గుంటుపల్లివద్ద డాన్ బాస్కో స్కూల్ ఆటో బోల్తాతో 14 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. డాన్ బోస్కో స్కూల్ నుండి స్కూల్ విద్యార్థులను తీసుకువెళ్లే ఆటో ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదం లో డాన్ బాస్కో స్కూల్లో ఐదో తరగతి విద్యార్థి నవ్య శ్రీ మతి చెందింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయని, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. గాయపడిన చిన్నారులను ఇబ్రహీంపట్నం పోలీసులు గొల్లపూడి ఆంధ్ర ఆస్పత్రికి తరలించారు.

కాంట్రాక్ట్ కార్మికులకు పనులు కల్పించండి

ఆందోళనలో పాల్గొన్న కార్మికులు సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -వన్‌టౌన్ : విజయవాడ రైల్వే స్టేషన్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులను చట్ట వ్యతిరేకంగా తొలగించిన రక్షక, పద్మావతి కాంట్రాక్ట్ సంస్థలపై చర్యలు తీసుకొని వెంటనే కాంట్రాక్ట్ కార్మికులకు పనులు కల్పించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు రైల్వే అధికారులను కోరారు. మంగళవారం కార్మికుల నిరసన కార్యక్రమం డిఆర్ఎం కార్యాలయం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కార్మికులను పనిలో తగినంత మందిని నియమించుకునే అవకాశం రైల్వే అధికారులకు ఇస్తూ రైల్వే బోర్డ్ తాజాగా ఉత్తర్వులు పంపిందని, ఈ ఉత్తర్వులు అమలు చేయమని రైల్వే అధికారులను కోరుతుంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. వెంటనే నిర్లక్ష్యాన్ని వీడి కార్మికులకు పని కల్పించాలని, కాంట్రాక్ట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్తర్వులను అమలు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇ.వి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.అజయ్ కుమార్‌రెడ్డి

హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో ఆక్రమణలు లేవు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్లో ఎటువంటి ఆక్రమణలు, కబ్జాలు జరగలేదని రాజీవ్ గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వర్తకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.అజయ్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, బత్తుల దుర్గారావు, సెక్రెటరీ బడేటి ధర్మారావు, జాయింట్ సెక్రెటరీ దంగేటి రవి కుమార్, కమిటీ సభ్యులు వెన్నం రత్నారావు చెప్పారు. హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ నిర్వహణకు స్థలం చాలటం లేదని, ప్రభుత్వం కనీసం 20 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే అక్కడికి వెళ్ళిపోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మంగళవారం సాయంత్రం రాజీవ్ గాంధీ హోల్ సేల్ మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా యూనియన్‌లో ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా హోల్ సేల్ వ్యాపారాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇక్కడకు మార్కెట్ వచ్చిన తర్వాత గత 32 సంవత్సరాలుగా కార్పొరేషన్‌కు మార్కెట్లో అద్దెలు కడుతున్నామని చెప్పారు. మార్కెట్లో ఎటువంటి దురాక్రమణలు జరగలేదని చెప్పారు. ఈ సమావేశంలో పలువురు వర్తకులు కూడా పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు వైద్య సేవలందించాలనే ప్రత్యేకమైన ఆలోచనతో ఈరోజు ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్టాప్‌లలో, రోడ్డు పక్కన నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని తీసుకువచ్చి, వారికి స్నానం చేయించి, వైద్య పరీక్షలు చేయించి, ఉచితముగా మందులు ఇప్పించి, వారికి మంచి భోజనం ఏర్పాట్లు చేశారు. అమెరికా నుండి వచ్చిన నాతాను, లిండ్సేలు వారికి పరిచర్య చేస్తూ పొరుగువారిని ప్రేమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సుమలత డాక్టర్ శ్వేత, డాక్టర్ రాజరత్నం, డాక్టర్ దేవ్, గ్రేస్ మినిస్ట్రీస్ పెద్దలు అబ్రహం, యోహాను, పాల్ ,ప్రభుదాస్, అనిల్,రవి, రమేష్, నాగరాజులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.